RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 43 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 22-06-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

పగలురేయి కలిసి పరిపూర్ణ దినమండ్రు
ప్రకృతిచక్రమందు వరుసజూడ
కష్టసుఖములున్న కలిసి సంపూర్ణంబు
మనిషిజీవితమున మహిమనిదియె

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




## ప్రశాంతంగా నీట్ రీ టెస్ట్

- 5400కు పైగా కేంద్రాల్లో నిర్వహణ
- హైదరాబాద్ లోనూ తరలివచ్చిన అభ్యర్థులు
- టఫ్ గా ఫిజిక్స్ పేపర్

2



## జెన్ జీ రూటే సెపరేటు!

- ట్రావెల్ రూల్స్ మార్చేస్తున్న నేటితరం
- ఏడాదికి ఒక టూర్ కాదు, మూడు చిన్న ట్రిప్పులు
- ఎయిర్‌బీన్‌బీ సర్వేలో వెల్లడైన కొత్త ట్రెండ్

2



## న్యాయ పోరాటం చేస్తా

- ఘాటుగా స్పందించిన మీనాక్షి నటరాజన్
- తన కోసం ఎవరూ రాజీనామా చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్య
- లీగల్ నోటీస్.. క్రిమినల్ కేసు ఎలా అవుతుందని ప్రశ్న
- బీజేపీ బండారం బయటపడిందని ఆరోపణ

2

# ప్రపంచ శాంతికి యోగా మార్గం

### అన్ని వయసుల వారు ఆచరించాలి

- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో 35 వేల మందితో యోగాసనాలు
- ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపు

యోగా ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక ఉత్సవంగా మారిందని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ఏడాదిలో సుదీర్ఘమైన రోజు అయినందునే జూన్ 21న ప్రపంచ యోగాదినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. యోగాను కేవలం కొన్ని ప్రత్యేక సందర్భాలకే పరిమితం చేయకుండా జీవితంలో భాగంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**న్యూఢిల్లీ:జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యోగా ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక ఉత్సవంగా మారిందని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ప్రపంచ యోగాదినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. యోగాను కేవలం కొన్ని ప్రత్యేక సందర్భాలకే పరిమితం చేయకుండా జీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కోల్‌కతాలోని రెడ్ రోడ్ వేదికగా జరుగుతున్న కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే పరిమితం కాదని, ప్రపంచ శాంతికి కూడా మార్గం చూపుతుందని, అన్ని వయసుల వారు యోగాను ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

-మిగతా 2 లో







## హామీలకు డబ్బులేవా?

- మూసీకి రూ.లక్షన్నర కోట్లు ఎలా వస్తాయి?
- గాంధీ పేరు చెప్పి పేదల ఇండ్లు కూల్చొద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**, శంషాబాద్/రాజేంద్రనగర్:**
పేదలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేకపోతే.. మూసీకి రూ. లక్షన్నర కోట్లు ఎలా వస్తాయి? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఆదివారం శంషాబాద్ పట్టణంలోని ఓ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. సభ్యత్వ నమోదుతో పాటు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గాంధీ పేరు చెప్పి పేదల ఇండ్లు కూల్చొద్దని రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. రేవంత్ నమ్మేది గాడ్సేనని, అలాంటి వ్యక్తి మహాత్మా గాంధీ విగ్రహం పెడతానని చెప్పడం దొంగ మాటలేనని విమర్శించారు. మూసీ పేరిట కాంగ్రెస్ విధ్వంసపు రాజకీయాలు చేస్తోందన్నారు. దీనికి బీజేపీ మద్దతు పలుకుతోందన్నారు. రాజేంద్రనగర్ హనుమాన్ నగర్‌లోని 350కి పైగా నివాసాల్లో ఉంటున్న వారిని ఖాళీ చేయాలని ప్రభుత్వం చెప్పడంతో కేటీఆర్ అక్కడి ప్రజలతో సమావేశమై వారికి భరోసా కల్పించి ధైర్యం చెప్పారు. ఒక్క ఏడాది ఓపిక పడితే సీఎంకా కేసీఆర్ వస్తారన్నారు.

-మిగతా 2 లో

సీఎం చంద్రబాబు రైతులకు

## క్షమాపణ చెప్పాలి

- అన్నదాత సుఖీభవ పథకంపై విమర్శలు
- రైతులకు పాక్షికంగానే నిధులు విడుదల చేశారు
- 60 లక్షల మంది అర్హులుంటే 46 లక్షల మందికే సాయం
- ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**అమరావతి:**
ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం రైతులను వంచిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద అరకొర నిధులు విడుదల చేసి, వరుసగా మూడో ఏడాది కూడా రైతులకు అన్యాయం చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 20న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడత ఆర్థిక సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. పీఎం-కిసాన్ పథకం నిధులతో కలిపి సుమారు 46.86 లక్షల రైతు కుటుంబాలకు ఈ ప్రయోజనం చేకూరింది.

-మిగతా 2 లో

## బీజేపీ హామీలపై సమాధానం చెప్పండి

- రాంచందర్ రావుకు మహేష్ గౌడ్ కౌంటర్
- రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలన -- 12 ఏళ్ళ బీజేపీ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- నల్లధనం, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలపై సమాధానం చెప్పాలని డిమాండ్
- మోదీ సమయం ఇస్తే బీజేపీ మూడు ఎన్నికల మేనిఫెస్టోలను ప్రశ్నిస్తామన్న పీసీసీ చీఫ్




**హైదరాబాద్ జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఘాటు కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ళలో చేసిన అభివృద్ధి పనులకు, కేంద్రంలో బీజేపీ 12 ఏళ్ళ పాలనలో చేసిన అభివృద్ధికి సంబంధించి బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. దేశానికి విదేశాల నుంచి నల్లధనం తీసుకొస్తామని, ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని బీజేపీ ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందో ప్రజలకు చెప్పాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సమయం ఇస్తే, బీజేపీ

-మిగతా 2 లో

# ఒకే విడతలో రైతు భరోసా!

### ఈనెల 30న 73 లక్షల మంది రైతుల ఖాతాలో నగదు

- మధిరలో నిధులు విడుదల చేయనున్న సీఎం రేవంత్
- ఇకనుంచి ఖరీఫ్ సీజన్కే పెట్టుబడి సాయం అందజేత?
- ఏడున్నర ఎకరాలకే పరిమితం చేసేందుకు సన్నాహాలు?



**హైదరాబాద్ జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వానికి ఆర్థిక భారమైన రైతులకు భరోసా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 30న ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో జరగనున్న బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి నిధులు విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కొత్త పట్టా పాసు బుక్ వివరాలను సీసీఎల్ఏ నుంచి ప్రభుత్వం తెప్పించుకుంది. మొత్తం 73 లక్షల మంది రైతుల ఖాతాలో రూ.9 వేల కోట్లు జమ

-మిగతా 2 లో




## ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

- పలువురు కేంద్ర మంత్రులతో భేటీలు
- పార్టీ అగ్రనేతలనూ కలిసే అవకాశం

**న్యూఢిల్లీ**
తెలంగాణ రాష్ట్రాభివృద్ధి, పలు కీలక ప్రాజెక్ట్ అనుమతులే ప్రధాన లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన చేపట్టారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేయనున్నారు. శనివారం ముంబయిలో జరిగిన ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ మనవరాలు, ఎంపీ సుప్రియా సులే కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అక్కడి నుంచి నేరుగా సాయంత్రం ఏడు గంటలకు ఢిల్లీ చేరుకున్నారు. నేడు, రేపు(22, 23 తేదిల్లో) సీఎం ఢిల్లీలోనే ఉండనున్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపై కేంద్ర మంత్రులతో సీఎం వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా... కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, ప్రహ్లాద్ జోషి, అశ్విని వైష్ణవ్, మనోహర్‌లాల్ ఖట్టర్, పీయూష్ గోయల్, ఇతర మంత్రుల అపాయింట్మెంట్

-మిగతా 2 లో



## హెల్తీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

- బాబా రామ్‌దేవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు, లోకేష్ యోగాసనాలు, యోగాభ్యాసం
- రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా యోగా సాధన
- రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతామని సీఎం ప్రకటన
- ఆగస్టు 15 నుంచి 'సంజీవని' ప్రాజెక్ట్ అమలు
- స్వస్థ గ్రామ, వార్డు సచివాలయాల్లో శాశ్వత యోగా మందిరాల నిర్మాణం

**అమరావతి జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన యోగా వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి సామూహిక యోగాభ్యాసంలో పాల్గొన్నారు. ప్రశాంత వాతావరణంలో బాబా రామ్‌దేవ్‌తో కలిసి యోగా చేయడం ఎన్నటికీ మరవలేని అనుభూతిని ఇచ్చిందని ఈ సందర్భంగా సీఎం హర్షం వ్యక్తం చేశారు. యోగాకు అంతర్జాతీయ స్థాయిలో అపారమైన గుర్తింపు తెచ్చి, నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 190 దేశాల్లో ఈ ఉత్సవాలు నిర్వహించేలా చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. మోదీ తన చొరవతో ప్రపంచానికి భారతదేశ శక్తులను చాటుతూ, దేశాన్ని అగ్రభాగాన

-మిగతా 2 లో

# ప్రశాంతంగా నీట్ రీ టెస్ట్

**5400కు పైగా కేంద్రాల్లో నిర్వహణ**
**హైదరాబాద్ లోనూ తరలివచ్చిన అభ్యర్థులు**
**టఫ్ గా ఫిజిక్స్ పేపర్**

**న్యూఢిల్లీ**




నీట్ యూజీ 2026 రీ టెస్ట్ ఆదివారం దేశవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా జరిగింది. దేశంలోని 551 నగరాల్లోని 5,440 కేంద్రాల్లోనూ, విదేశాల్లోని 14 కేంద్రాల్లోనూ ఈ రీ టెస్టును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహించింది. ఈ పరీక్షకు 22.79 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ కారణంగా మే 3న జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేసిన సంగతి తెలిసిందే. పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం నీట్ పరీక్షను మరోసారి నిర్వహించారు. మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు ఈ పరీక్ష జరిగింది. అయితే వికలాంగ అభ్యర్థులకు సాయంత్రం 6:20 గంటల వరకు పరీక్ష రాయడానికి అనుమతించారు. ఈ పరీక్షను ఇంగ్లీష్‌తో సహా 12 భారతీయ భాషలలో నిర్వహించారు. ఎన్టీఏ అధికారుల సమాచారం ప్రకారం 95,000కు పైగా పరీక్షా గదులలో మొత్తం 1,38,560 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని జాతీయ, రాష్ట్ర, మంత్రిత్వ శాఖల స్థాయిలో వర్చువల్‌గా పర్యవేక్షిస్తున్నామని ఎన్టీఏ అధికారులు తెలిపారు. అలాగే 51,311 జామర్లను అందుబాటులో ఉంచినట్టు కూడా చెప్పారు. పరీక్ష సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా కేంద్రాల వద్ద డ్రోన్‌లను, అదనపు సిబ్బందిని మోహరించారు. దేశ రాజధానితో సహా అనేక రాష్ట్రాల్లో, పరీక్షా కేంద్రాల వెలుపల వేచి ఉన్న తల్లిదండ్రులు, సంరక్షకుల కోసం ఉచిత తాగునీరు, అల్పాహారం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. దేశరాజధాని ఓఖ్లాలోని ఎన్టీఏ ప్రధాన కార్యాలయం నుంచి పరీక్ష సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమీక్షించారు. “పరీక్షను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం” అని విద్యా మంత్రిత్వ శాఖ తెలిపింది. కొంత మంది అభ్యర్థులు, అభ్యర్థుల తల్లిదండ్రులతో ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడారు. తమ సమస్యలను వారు మంత్రికి తెలియచేశారు.

# జెన్ జీ రూటే సెపరేటు!

**-ట్రావెల్ రూల్స్ మార్చేస్తున్న నేటితరం**
**- ఏడాదికి ఒక టూర్ కాదు, మూడు చిన్న ట్రిప్పులు**
**-ఎయిర్‌బీఎన్‌బీ సర్వేలో వెల్లడైన కొత్త ట్రెండ్**

**బిజినెస్**



ఏడాది పొడవునా కష్టపడి, పక్కాగా ప్లాన్ చేసుకుని సంవత్సరానికి ఒకే ఒక పెద్ద లాంగ్ ట్రిప్ వేసే పాతకాలపు ట్రావెల్ పద్ధతులకు భారతీయ జెన్ జీ తరం నిశ్శబ్దంగా చరమగీతం పాడుతోంది. ప్రముఖ ట్రావెల్ ప్లాట్‌ఫామ్ ‘ఎయిర్‌బీఎన్‌బీ’ దేశంలోని 11 ప్రధాన నగరాల్లో జరిపిన తాజా సర్వేలో పలు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. నేటితరం యువత లాంగ్ టూర్స్ కంటే.. ఎప్పటికప్పుడు రీఛార్జ్ అవ్వడానికి వీకెండ్ ప్లాన్స్ లేదా చిన్న చిన్న విహారయాత్రలకే జై కొడుతున్నారు. ఈ రిపోర్ట్ ప్రకారం.. ఏకంగా 87 శాతం మంది యువత వారంలోపు ముగిసిపోయే షార్ట్ ట్రిప్స్‌కే మొగ్గు చూపుతున్నారు. ఒకే ఒక పెద్ద ట్రిప్ కంటే ఏడాదిలో 3 చిన్న చిన్న పర్యటనలు చేయడానికి 70 శాతం మంది ఇష్టపడుతున్నారు.

**ప్లాన్ లేకపోవడమే ప్లాన్..**

మ్యాప్ లేని) తరం అని పిలుస్తోంది. వీరు ఒక టైమ్ టేబుల్ ప్రకారం ప్రదేశాలను చూడటానికి ఇష్టపడరు. 95 శాతంమంది తమ ట్రిప్ చాలా పర్సనల్గా, యూనిక్గా ఉండాలనుకుంటున్నారు. ఇందుకోసం 64 శాతం మంది యువత కొత్త ప్రదేశాలను ఎక్స్‌ప్లోర్ చేయడానికి వీలుగా తమ ప్లాన్స్‌లో కొన్ని భాగాలను ఉద్దేశపూర్వకంగా ఖాళీగా (ఎలాంటి ప్లాన్ లేకుండా) వదిలేస్తారు. అన్నిటికంటే విచిత్ర ఏంటంటే.. ప్రతి ముగ్గురిలో ఇద్దరు కస్టమర్లు అసలు చూడదగ్గ ప్రదేశాలు చూడకుండా తప్పక చేయాల్సిన పనుల లిస్ట్ ఏదీ పెట్టుకోకుండా, కేవలం ఒకచోట కూర్చుని ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవడానికే ట్రిప్స్ వేస్తున్నారు.

**డెస్టినేషన్ ముఖ్యం కాదు..**

తాము ఎంచుకునే డెస్టినేషన్ తమ అభిరుచికి తగ్గట్టుగా ఉండాలని 92 శాతం మంది చెబుతున్నారు. వీరికి టూరిస్ట్ స్పాట్స్ కంటే లోకల్ మార్కెట్లు, దుకాణాల్లో తిరగడమే ఇష్టం. 82 శాతం మంది వసతికే ప్రాధాన్యత ఇస్తుండగా, 78 శాతం మంది సగానికి పైగా సమయాన్ని రూమ్లోనే గడుపుతున్నారు. వీరు కోరుకునేది చక్కని బాల్కనీ, లోకల్ మార్కెట్లకు దగ్గరగా ఉండటం, మారుతింపు చేసుకోవడానికి వీలుగా ఉండే.

# ప్రపంచ శాంతికి యోగా మార్గం

**మొదటి తరువాయి**

‘70 ఏళ్ళలోనూ ఆరోగ్యంగా ఉండాలి’

“ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అంటే వయస్సు పైబడినా సామర్థ్యం తగ్గకూడదు. యోగా మన జీవితం నిరంతర వృద్ధి చెందేలా చేస్తుంది. 20 ఏళ్ళ వయసులో ఉన్నదానికంటే 40 ఏళ్ళలో మరింత శరీర సౌలభ్యాన్ని కలిగి ఉండాలి. 30 ఏళ్ళ వయసుతో పోలిస్తే 50 ఏళ్ళలో మరింత ఉత్సాహంగా ఉండాలి. 50 ఏళ్ళ కంటే 70 ఏళ్ళ వయసులో మరింత రోగ నిరోధకత కలిగి ఉండాలి. అందుకు యోగా సహాయపడుతుంది. మన శరీరాన్ని అనువుగా, మన శక్తిస్థాయిలను అధికంగా ఉంచేందుకు యోగా సహాయపడుతుంది. అలాగే ప్రశాంతమైన, ఒత్తిడి లేని జీవితం గడపడానికి కూడా సహాయపడుతుంది. జీవనశైలి వల్ల వచ్చేరోగాలను దూరం చేస్తుంది. అంతేకాకుండా జీవితకాలం నిత్య విద్యార్థిగా ఉండాలని యోగా బోధిస్తుంది. మన గురించి మనం ఎంత ఎక్కువ తెలుసుకుంటే మనల్ని మనం అంత మెరుగ్గా మలుచుకోగలం. అందుకే ఆరోగ్యకరమైన వృద్ధాప్యమనే యోగా థీమ్ కేవలం వయసు పైబడినవారికే కాదు, అన్ని వయసుల వారికి సంబంధించిందని భావించాలి” అని ప్రధానమంత్రి మోదీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో బెంగాల్ గవర్నర్ ఆర్.ఎస్ రవి, ముఖ్యమంత్రి సువెందు అధికారి, ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్రావు జాదవ్ తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది యోగా సాధకులతో కలిసి ప్రధాని మోదీ ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా ఉండాలనే థీమ్తో ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మోదీ తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా 2,500 ప్రాంతాల్లో వేడుకలు

ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2,500 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. 210కు పైగా భారత రాయబార కార్యాలయాలు, దౌత్య మిషన్లు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి. ఆరోగ్యం, సామరస్యం, సమష్టి సంక్షేమానికి యోగా ఒక ప్రపంచ ఉద్యమంగా మారిందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రపంచ జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్యవంతమైన, చురుకైన జీవనశైలిపై అవగాహన పెంచడంలో యోగా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంది.

# న్యాయ పోరాటం చేస్తా

**-ఘాటుగా స్పందించిన మీనాక్షి నటరాజన్**
**-తన కోసం ఎవరూ రాజీనామా చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్య**
**-లీగల్ నోటీస్.. క్రిమినల్ కేసు ఎలా అవుతుందని ప్రశ్న**
**-బీజేపీ బండారం బయటపడిందని ఆరోపణ**

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:**

తన కోసం ఎవరూ రాజీనామా చేయాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. ఆదివారం నాంపల్లిలోని గాంధీ భవన్‌లో ఆమె మాట్లాడుతూ.. తాను మధ్యప్రదేశ్ కు చెందిన వ్యక్తిని తెలిపారు. తెలంగాణ నుంచి రాజీనామా చేయించినా తాను ఆ రాజీనామా స్థానాన్ని తాను తీసుకోనన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ప్రముఖ న్యాయవాది, ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ లాంటి వ్యక్తుల కోసం వేరే రాష్ట్రాలు సీట్లు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. తన లాంటి వారి కోసం తెలంగాణ రాజ్యసభ స్థానాన్ని ఇస్తే.. అందుకు తాను ఒప్పుకోనని పేర్కొన్నారు. తన కేసుల అంశాన్ని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నాయకులు సమాచారం ఇచ్చారనేది పచ్చి అబద్ధమని మీనాక్షి నటరాజన్ తెలిపారు. బీజేపీనే కావాలని అబద్ధాలు సృష్టించిందని మండిపడ్డారు. తాను ఎప్పుడైనా బాధితుల పక్షమేనని పేర్కొన్నారు. శ్రీతకు కూడా తాను అండగా ఉన్నానని చెప్పారు. ఆమెకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయని వివరించారు. శ్రీతపై అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ.. ఒక మహిళగా ఆమె వెర్షన్ విన్నామని తెలిపారు. ఆమె బాధను అర్థం చేసుకొని డీసీసీ అధ్యక్షుడిని తొలగించమని



చెప్పారు. కేసు ఉన్నంత మాత్రాన తన నామినేషన్ తిరస్కరణ కాలేదని స్పష్టం చేశారు. బీజేపీ, ఎన్నికల సంఘం పూర్తిగా కాంప్రమైజ్ అయ్యాయని.. అందుకే తన నామినేషన్ తిరస్కరించారని మీనాక్షి అన్నారు. కేవలం ఇది ఒక్క సీటుకు సంబంధించిన విషయం కాదని తెలిపారు. ఒకే దేశం ఒకే ఎన్నిక చేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. తన నామినేషన్ విషయంలో బీజేపీ చేస్తున్న ఆరోపణలు అబద్ధమని చెప్పారు. గడపత పాలు తాగుతున్నాయని బీజేపీ అబద్ధాలను సృష్టించిందని సోదాహరణగా వివరించారు. ఇప్పుడు సోషల్ మీడియా యుగం అని.. అన్ని విషయాలు బయటకు వస్తాయని మీనాక్షి నటరాజన్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీని ఇబ్బంది పెట్టేందుకు బీజేపీ అనేక అబద్ధాలను సృష్టించిందని అన్నారు. రాజ్యసభ నామినేషన్ రిజెక్ట్ చేసినందుకు తనకేం బాధ లేదన్నారు. తన నామినేషన్ తిరస్కరించడం వల్ల బీజేపీ బండారం బయట పడిందని పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని తెలిపారు. బీజేపీ నేతలను నామినేషన్ రూమ్‌లోకి ఎలా అనుమతించారంటూ ఈ సందర్భంగా సందేహం వ్యక్తం చేశారు. స్వతంత్రంగా ఉండాల్సిన సంస్థలన్నీ కాంప్రమైజ్ అయ్యాయని మీనాక్షి నటరాజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ అవకాశం లేదని బీజేపీకి అర్థమైంది. క్రాస్ ఓటింగ్ అవకాశం లేదని ఎన్నికల అధికారులతో ఆ పార్టీ నేతలు కుమ్మక్కు అయ్యారని విమర్శించారు. పరిమళ్ నాథ్వానీకి ఇచ్చిన అవకాశం తనకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 2023 రూల్ బుక్ అడ్డం పెట్టుకుని నాథ్వానీ నామినేషన్ కరెక్షన్ కోసం 24 గంటలు సమయం ఇచ్చారని. కానీ తనకు 2026 రూల్ బుక్ ప్రకారం నామినేషన్ కరెక్షన్ కు అవకాశం ఇవ్వలేదని చెప్పారు. తనకు సంబంధం లేని కేసుతో నామినేషన్ తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యక్తి ఇచ్చిన కేసులో తనకు లీగల్ నోటీస్ వచ్చిందని అన్నారు. లీగల్ నోటీస్.. క్రిమినల్ కేసు ఎలా అవుతుందని ప్రశ్నించారు. నామినేషన్ పత్రంలో లీగల్ నోటీస్ అనే కాలమ్ లేదని గుర్తు చేశారు. మధ్యప్రదేశ్ పార్టీలో 62 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని వివరించారు. రాజ్యసభ ఎంపీగా గెలవాలంటే 58 మంది సభ్యులు అవసరం అవుతారన్నారు. ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలిచే సీటు ఇది అని స్పష్టం చేశారు. అయితే బీజేపీకి సంఖ్యాబలం లేకున్నా మూడో స్థానానికి నామినేషన్ వేశారని తెలిపారు. మూడో నామినేషన్ వేశారంటేనే బీజేపీ కుట్ర అర్థమవుతోందని చెప్పారు. కానీ కాంగ్రెస్ పార్టీలోని వారంతా తనతో కలిసి నడిచారని చెప్పారు.

## బీజేపీ హామీలపై
# సమాధానం చెప్పండి

**మొదటి తరువాయి**



గత మూడు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తామని అన్నారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ సమయం గురించి మాట్లాడాలని సూచించారు. ముందుగా బీజేపీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని, కాంగ్రెస్ పై విమర్శలు చేయడానికి ముందు తమ పాలనపై సమాధానం చెప్పాలని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

# హామీలకు డబ్బులేవా?

**మొదటి తరువాయి**

హనుమాన్ నగర్ ప్రజలకు కార్తీక్ రెడ్డి అండగా ఉంటాడన్నారు. సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, ఎమ్మెల్యేలు నవీన్ కుమార్ రెడ్డి, సురభి వాణీదేవి, మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అంజయ్య యాదవ్, రాజేంద్రనగర్ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు రైతులకు
# క్షమాపణ చెప్పాలి

**మొదటి తరువాయి**

దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5,000, కేంద్రం వాటాగా రూ.2,000 కలిపి ప్రతి లబ్ధిదారుడికి మొత్తం రూ.7,000 చొప్పున అందాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా స్పందించిన షర్మిల, ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది అర్హులైన రైతులు ఉండగా, కేవలం కొంతమందికి మాత్రమే నిధులు కేటాయించారంటూ ఆమె ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పెట్టుబడి సాయం, కనీస మద్దతు ధర, పంటల భీమా వంటి వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆమె సూచించారు.

# ఒకే విడతలో రైతు భరోసా!

**మొదటి తరువాయి**

చేసేందుకు పక్కా ప్లాన్ చేస్తోంది. యాసంగిలో రెండు ఎకరాలకే పెట్టుబడి సాయం అందించడంతో రైతుల నుంచి వ్యతిరేకత వచ్చింది. దీంతో దాని నుంచి బయటపడేందుకు ఒకేసారి జమ చేస్తే బాగుంటుందని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు. ఇక నిధుల కొరత ఏర్పడితే మొదట ఎకరం చొప్పున 9 రోజుల్లో పూర్తిగా పంపిణీ చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖలో టాక్ వినిపిస్తోంది.

ఏడున్నర ఎకరాలకే

మరోవైపు యాసంగి సీజన్లో భరోసా సాయం అందజేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రబీ సీజన్లో పంటల సాగు తక్కువగా ఉంటుంది. వరి, మొక్కజొన్న కూరగాయల పంటలు మాత్రమే సాగు అవుతాయి. అయితే వరి తర్వాత పెద్ద మొత్తంలో సాగు చేసే పంట పత్తి. ఇది వానాకాలంలోనే వేయగా జనవరి వరకు పూర్తవుతుంది. రెండోసారి రబీలో సాగు చేయరు. అలాంటప్పుడు పత్తికి పెట్టుబడి సాయం ఎందుకని ప్రభుత్వ పెద్దలు సమాలోచనలు చేస్తున్నట్టు తెలిసింది. దీంతో రైతు భరోసా ఇక ఖరీఫ్ సీజన్కే పంపిణీ చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖలో ప్రచారం జరుగుతోంది. ధనవంతులైన రైతులకు కూడా భరోసా ఇస్తే ప్రభుత్వానికి ప్రయోజనం లేదని, సన్న, చిన్న కారు రైతులే వేయాలనే అంచనాకు వచ్చినట్టు సమాచారం. వచ్చే వానాకాలం 7.20 గంటల వరకు పరిమితి పెట్టి ఆ లోపు భూమి కలిగిన వారికే భరోసా సాయం అందజేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాల భూమి ఉంటే అందులో 20 నుంచి 25 లక్షల ఎకరాల భూమి రియల్ ఎస్టేట్, కాలువలు, కుంటలు, బీడు భూములు, సాగుకు పనికి రాని పడవు భూములున్నాయి. వీటిని భరోసా జాబితా నుంచి ప్రభుత్వం ఇప్పటికే తొలగించింది.

శాటిలైట్ సర్వేనే కీలకం

ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయం శాటిలైట్ చిత్రాల ఆధారంగా ప్రతి గ్రామంలో సర్వే నంబర్వారీగా పంట విస్తీర్ణం లెక్కించేందుకు స్విట్జర్లాండ్ దేశానికి చెందిన స్టార్ మ్యాప్ సంస్థతో ఒప్పందం చేసుకుని, రాష్ట్రవ్యాప్తంగా పంటల సాగు వివరాలను సేకరించింది. 95 శాతం ఎలాంటి పంటలు వేశారో గుర్తించింది. శాటిలైట్ సర్వే చేసిన వివరాలను పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాకు ఐదు గ్రామాలను ఎంపికచేసి ఏకవేళలో సర్వే చేయించగా ఒకే విధంగా వచ్చింది. దీంతో ఇకనుంచి శాటిలైట్ సర్వే ఆధారంగానే పెట్టుబడి సాయం అందించనుంది. ఈ సర్వే ద్వారా ప్రకృతి విపత్తులకు నష్టపోయిన రైతులను గుర్తించి పరిహారం అందజేయవచ్చు. సాగు చేసిన భూముల ఆధారంగా విత్తనాలు, ఎరువులు ఎంత కావాలో ముందుగా సిద్ధం చేసుకునే వీలుంటుంది. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం పంట సాగు చేసిన రైతులకు అందుతుందని ప్రభుత్వం బలంగా భావిస్తోంది.

# హెల్తీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

**మొదటి తరువాయి**

నిలబెడుతున్నారని కొనియాడారు. సాంకేతికత, ఆధ్యాత్మికతల కలయికతోనే సమాజ భవిష్యత్తు ముడిపడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఆధ్యాత్మికత, యోగా సాధన ద్వారానే ‘హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్’(హెచ్ఏపీ) సాధ్యమవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో విశాఖపట్నంలో ‘యోగాంధ్ర-2025’ పేరిట భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రధాని మోదీ సమక్షంలో గిన్నిస్ బుక్, ప్రపంచ రికార్డులను సృష్టించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వేర్వేరు అంతర్జాతీయ యోగా వేడుకలను పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా ప్రజలు యోగా సాధన చేస్తున్నారని, ఈ సంఖ్యని ఇంటింటికీ చేర్చి ప్రజారోగ్యాన్ని కాపాడటమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో బాబా రామ్‌దేవ్ చేసిన అమోఘమైన కృషిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. రాష్ట్రంలో యోగా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తామని, స్టాండర్డ్ యోగా ప్రోటోకాల్‌ను రూపొందించడానికి ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఇందుకోసం ‘యోగాంధ్ర’ పేరిట ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను కూడా తీసుకురానున్నారు. అలాగే, రాష్ట్రంలోని స్వస్థ గ్రామ, వార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్లను పూర్తిగా దూరంగా పెట్టాలని, రసాయన రహిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా అనారోగ్యాలను దరిచేరనివ్వకుండా చూసుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని (గ్రీన్ కవర్) 50 శాతానికి పెంచుతామని చెబుతూ.. రాబోయే ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మక ‘సంజీవని’ ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేయడంతో పాటు యోగాను కూడా అందులో భాగం చేస్తున్నాన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గంట పాటు యోగా, ధ్యానం, ప్రాణాయామంకు కేటాయిస్తే అనారోగ్యాల చుట్టూ తిరగాల్సిన అవసరమే రాదని చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం వ్యసన ముక్త భారత ప్రచార యాత్ర వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

**మొదటి తరువాయి**

కోరినట్టు సమాచారం.

**రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ**

ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాత్ సింగ్‌తో సీఎం భేటీ కానున్నట్టు తెలిసింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది సుందరీకరణ, పునరుజ్జీవన ప్రాజెక్ట్ అభివృద్ధి పనులకు కేంద్ర రక్షణ శాఖ సానుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని బాపూఘాట్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించడానికి కావాల్సిన ‘గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ ’ కోసం 83 ఎకరాల భూము లు ఇవ్వడానికి రక్షణ శాఖ అంగీకారం తెలిపింది. గోల్కొండ ఆర్టిలరీ పరిధి లోని రూ. 533 కోట్ల విలువైన భూములు బదలాయింపునకు ఆమోదం తెలిపిం ది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి సీఎం కృతజ్ఞతలు తెలపనున్నారు. అలాగే సికింద్రాబాద్ ఫ్లైఓవర్ నిర్మాణాలకు కంటోన్మెంట్ భూముల అప్పగింత, సైనిక్ స్కూల్, ఇతర రక్షణ భూముల బదలాయింపు అంశాలపై మరోసారి విజ్ఞప్తి చేయనున్నట్టు సమాచారం.

రైతు సమస్యలపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో చర్చలు

అభివృద్ధితో పాటు రైతులు ఎదుర్కొంటోన్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ముఖ్యంగా పారా బాయిల్డ్ బియ్యం, ధాన్యం ఉత్పత్తి, బకాయిల విడుదల అంశంపై కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి భేటీ కానున్నట్టు సమాచారం. గత పర్యటనలో భాగంగా పారాబాయిల్డ్ బియ్యాన్ని సేకరించాలని సీఎం కోరారు. అలాగే ఈసారి భారీ దిగుబడి నేపథ్యంలో అంచనాకు మించిన సేకరణ, రాష్ట్రం లో బియ్యం సేకరణలో కలుగుతోన్న ఇబ్బందులపై చర్చించనున్నారు. దీంతో పాటు పాఠశాలలు, హాస్టళ్లు, ఐసీడీఎస్ కేంద్రాల ద్వారా ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్ (ఎఫ్ఆర్‌కే) పంపిణీని పునరుద్ధరించాలని కోరనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

## ప్రభుత్వ బడిలో చదివితేనే ప్రభుత్వ ఉద్యోగానికి ప్రాధాన్యత




**పాలకుర్తి, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకే భవిష్యత్తులో సర్కారు ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యత ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి విమలాదేవి తెలిపారు. ఈశాల తక్కల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమం జరిగింది. గత ఐదు రోజులుగా గ్రామ పాలకవర్గం ప్రైవేటు స్కూల్ బస్సులను అడ్డుకోవడంతో, విద్యాశాఖ అధికారులు తల్లిదండ్రులకు ప్రభుత్వ బడుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు సౌకర్యాలపై ప్రశ్నించగా, అధికారులు నాణ్యమైన విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తున్నదని వివరించారు. గ్రామ సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఇరవై ఏళ్ల క్రితం ఈ పాఠశాలలో 300 మందికి పైగా విద్యార్థులు చదువుతుండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 45కు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో పాఠశాలలో కెమెరాలు, సెక్యూరిటీ గార్డు, అవసరమైన ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి ప్రైవేటు బడులకు ధీటుగా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడంతో తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా సూర్యనగర్ ప్రైమరీ స్కూల్‌ను హై స్కూల్‌లో విలీనం చేసినట్టు ఎంఇఓ విమలాదేవి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు యోగాసనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒడ్నాల జ్యోతి రాజు, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చిన ఏబీవీపీ




**హుస్నాబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు వ్యతిరేకంగా ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పిలుపునిచ్చింది. నగర కార్యదర్శి బత్తుల రాజు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో గ్రామాల్లోని ప్రభుత్వ బడులను మూసివేయాలనే ప్రభుత్వ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తుకు హానికరమని విమర్శించారు. ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో విచ్చలవిడిగా జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, పేద విద్యార్థులకు 25% సీట్లు కేటాయించే విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఎంఇఓ, డిఇఓ పోస్టులతో పాటు టీచింగ్, నాన్-టీచింగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆయన కోరారు. గురుకుల పాఠశాలలకు భవనాలు నిర్మించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రైవేట్ స్కూల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న పుస్తకాలు, యూనిఫాం విక్రయాలను నిషేధించాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఐడి కన్వీనర్ చరన్, మిషన్ సాహసి కన్వీనర్ అశ్విని, కో కన్వీనర్ ప్రసన్న, శ్రావణ్, జస్వంత్, కార్తీక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



**హుస్నాబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: తెలంగాణ జాతిపిత, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 15వ వర్ధంతి సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళుల కార్యక్రమం జరిగింది. సంఘ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. సంఘ అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ పాత్ర అపారమని, ఉద్యమానికి దిశానిర్దేశం చేసి ప్రజల్లో చైతన్యం నింపారని కొనియాడారు. 2011 జూన్ 21న ఆయన కన్నుమూయడం బాధాకరమని, తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన ఆయనను అధికారికంగా జాతిపితగా గుర్తించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. అలాగే విశ్వకర్మల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, కార్పొరేషన్, నిధులు, పథకాలు, పింఛన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు అనువోజు బాలకృష్ణమాచారి, పోలోజు సదాచారి, వడ్లూరి కుమారస్వామి, పోలోజు రమేష్, చొప్పదండి సూర్యప్రకాశ్, గొల్లపల్లి సద్గుణాచారి, అనువోజు వెంకటాద్రి, శ్రీరామోజు రాములు, రాజయ్య, మైసయ్య, కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల సమస్యలపై ప్రజల ఆగ్రహం



**ఖానాపూర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో రోడ్ల పనులు అసంపూర్తిగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతర్గత రహదారులు, మంచిర్యాల్--నిర్మల్--జగిత్యాల్ ప్రధాన రహదారి పనులు నిలిచిపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయిబాబా ఆలయం నుండి జూనియర్ కళాశాల వరకు వన్‌వే రహదారి నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో గతంలో ప్రమాదాలు జరిగాయని ప్రజలు గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో రోడ్డు పనులు ప్రారంభమైనా, పూర్తి కాకపోవడంతో సమస్యలు మరింత తీవ్రమయ్యాయని వారు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ వేలాది వాహనాలు ఈ రహదారులపై ప్రయాణిస్తుండగా, గుంతలతో నిండిన రోడ్ల కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయి. పట్టణ ప్రజలు సోషల్ మీడియాలో, ఫ్లెక్సీల ద్వారా తమ గోడును వ్యక్తం చేస్తూ, రోడ్ల పనులు పూర్తయ్యే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. సంబంధిత శాఖలు, రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని రోడ్ల పనులు పూర్తి చేయాలని, లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## బాల వికాస్ సర్టిఫికెట్ పంపిణీ



**ఖానాపూర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సింగపూర్ గ్రామపంచాయతీలో బాల వికాస్ సర్టిఫికెట్, భజన సర్టిఫికెట్‌లను బాల వికాస్ అధ్యక్షుడు భీమ్ సింగ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లక్‌పతి, సీనియర్ బాల వికాస్ నాయకులు చిట్యాల రత్నాకర్‌రావు, సభ్యులు పాల్గొన్నారు. గ్రామంలో భజన కార్యక్రమం అనంతరం సర్టిఫికెట్‌లను అందజేయడంతో పాల్గొన్నవారు ఆనందం వ్యక్తం చేశారు.

## బీజేపీ యువ మోర్చా సమక్షంలో ఘనంగా నమో యువ కన్‌క్లేవ్




**పెద్దపల్లి, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో నమో యువ కన్‌క్లేవ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేండ్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్ల మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై యువతను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, వారు రాజకీయాలు, సామాజిక సేవ, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని వికసిత భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువ మోర్చా చేపడుతున్న కార్యక్రమాలు యువతలో జాతీయ భావన, నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథాన్ని పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యువత, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి పథకాల గురించి వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బూతగడ్డ రాజకుమార్, కో-కన్వీనర్ రామగిరి అఖిల్, జిల్లా నాయకులు శివంగారి సతీష్, కుర్మ వెంకటకృష్ణ, పుదారి హరీష్, బెజ్జంకి దిలీప్, వేణు, బొల్లం అనిల్, అరుణ్ కుమార్, శ్రీనివాస్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. యువ మోర్చా కార్యకర్తలు, బీజేపీ శ్రేణులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వరుణ దేవుని అనుగ్రహంకై ప్రత్యేక పూజలు



**రామడుగు, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మోతే గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి, శివాలయంలో పరమశివునికి జలాభిషేకం చేసి అర్చనలు చేశారు. అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి వరుణ దేవుని అనుగ్రహం కోసం ప్రార్థించారు. గ్రామ శ్రేయస్సు, రైతుల సంక్షేమం, పంటల సమృద్ధి కోసం భక్తులు దేవతలను వేడుకున్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో గ్రామస్థులు సామూహికంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, అన్ని వర్గాల ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ఎస్సీ బాలుర హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**అమ్రాబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని యూఎస్ఎఫ్ఐ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు ఎండి సయ్యద్ మాట్లాడుతూ హాస్టల్‌లో బాత్‌రూమ్ తలుపులు సరిగా లేకపోవడం, పరిసరాలు శుభ్రం చేయకపోవడం వల్ల తీవ్ర దుర్వాసన, అపరిశుభ్రత నెలకొని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు, డివిజన్ కమిటీ నాయకులు మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ లక్ష్యం నీరుగారుతోంది



**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన జిల్లాలో ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గృహాలపై సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ పథకంలో వెండర్ల నిర్లక్ష్యం, నాణ్యతా లోపాలు, అధికారుల పర్యవేక్షణ కొరవడటం వల్ల వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సబ్సిడీ మంజూరు, ఇన్‌స్టాలేషన్ ఆలస్యం, సాంకేతిక సమస్యల పరిష్కారంలో జాప్యం వంటి సమస్యలు లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కొంతమంది వెండర్లు వినియోగదారుల ఫిర్యాదులకు స్పందించకపోవడంతో ప్రజల్లో పథకంపై నమ్మకం దెబ్బతింటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలు పాటించని సంస్థలపై చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన విద్యుత్ అందించాలన్న కేంద్ర సంకల్పం విజయవంతం కావాలంటే వెండర్లపై కఠిన పర్యవేక్షణతో పాటు వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించే వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాపువాడలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో 12 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, రూ. 37,670 నగదు, 12 మొబైల్ ఫోన్లు, ఒక కారు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితులను, స్వాధీనం చేసిన వస్తువులను వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. నగరంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.



## బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా సత్యవతి నియామకం



**ఖానాపూర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీజేపీ మహిళా మోర్చా నిర్మల్ జిల్లా అధ్యక్షురాలిగా ఖానాపూర్ 8వ వార్డు కౌన్సిలర్ బొప్పరపు సత్యవతిని రాష్ట్ర అధ్యక్షురాలు శిల్ప శెట్టి నియమించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించడం గర్వకారణమని, మహిళా మోర్చా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఖానాపూర్ వార్డు సభ్యురాలిగా జిల్లా అధ్యక్షురాలిగా నియమించడం స్థానిక బీజేపీ శ్రేణులు ఆనందంగా స్వాగతించి అభినందనలు తెలిపారు.

## ఘనంగా పెద్ద బాడిసె పుస్తకావిష్కరణ





**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య సభలో కవి, ఆంగ్ల ఉపాధ్యాయుడు మియాపురం శ్రీనివాస్ రచించిన పెద్ద బాడిసె కవితా సంపుటిని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గంటా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ చరిత్ర, అభ్యుదయ పోరాటాలను ప్రతిబింబించే ఈ రచన విశ్వకర్మల వృత్తి పనిముట్లను అక్షరబద్ధం చేసి ఒక చారిత్రక కావ్యంగా నిలిచిందని అన్నారు. విశిష్ట అతిథి కూకట్ల తిరుపతి ఆధునిక యాంత్రికీకరణ చేతివృత్తుల జీవితాలను దెబ్బతీసిందని, ఈ పుస్తకం విశ్వకర్మల పనిముట్ల పరిచయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆత్మీయ అతిథి గందె పరుశురాం రావు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా వస్తువులను కవితా రూపంలో వివరించారని ప్రశంసించారు. ప్రధాన వక్త ఎర్రోజు వెంకటేశ్వర్లు విశ్వకర్మలే గుహ నుండి గృహంలోకి తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షత వహించగా, పెద్దిరాజు సత్యనారాయణ రాజు ఆహ్వానం పలికారు. అన్నాడి గజేందర్ రెడ్డి, కాళిదాసు, కసిరెడ్డి జలంధర్ రెడ్డి, తడిగొప్పుల కుమారస్వామి, చిమ్మని చంద్రశేఖర్, కొండ దినేష్, రాజమల్లయ్య, సందెవేని నరేంద్ర, కట్ట శ్యామ్ సుందర్, రాపర్తి వెంకటేశ్వర్లు, గూడెపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదానికి గురైన ఎలక్ట్రిక్ బస్సు

-- ప్రయాణికులు క్షేమం





**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్--హైదరాబాద్ ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులో ఆదివారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ సమీపంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. బస్సులో ప్రయాణిస్తున్న 37 మంది ప్రయాణికులను డ్రైవర్ అప్రమత్తంగా కిందికి దింపడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులు వింత వాసన రావడంతో డ్రైవర్‌కు సమాచారం అందించగా, ఆయన సమయస్ఫూర్తితో బస్సును రోడ్డుపక్కన నిలిపి అందరినీ సురక్షితంగా బయటకు దించారు. సమీపంలో పెట్రోల్ బంక్ ఉండటంతో ప్రమాద తీవ్రత పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో అందరూ క్షేమంగా బయటపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది చేరుకునేలోపే బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదానికి గల కారణాలపై ఆర్టీసీ, అగ్నిమాపక శాఖ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రయాణికులు డ్రైవర్ అప్రమత్తత వల్లే తమ ప్రాణాలు దక్కాయని కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా ఏకగ్రీవం

**గాంధారి జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం గాంధారి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బిస గణేష్ ఆధ్వర్యంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చాకలి రాజు గారి అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ కమిటీని నియమించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కె. రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాను గౌడ్, జనరల్ సెక్రెటరీ గణేష్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

**కరీంనగర్/పెద్దపల్లి/మానకొండూర్ :జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న ఘనంగా నిర్వహించారు. మానకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమం జరిగింది. నాయకులు యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప ఆధ్యాత్మిక సంపద అని, శారీరక--మానసిక ఆరోగ్యానికి యోగా కీలకమని పిలుపునిచ్చారు. శాతవాహన విశ్వవిద్యాలయంలో యోగ ఫర్ హెల్తీ ఏజింగ్ ఇతివృత్తంతో జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ యోగా వృద్ధాప్యంలో ఆరోగ్యాన్ని కాపాడుతుందని, విద్యార్థులు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందించుకోవడానికి యోగా సాధన చేయాలని సూచించారు. యోగా గురువులు వివిధ ఆసనాలను ప్రదర్శించారు. హుస్నాబాద్‌లో ఎల్లమ్మ చెరువు కట్టపై మున్సిపల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా యోగాసనాలు వేశారు.



సూర్యనమస్కారాలు శరీర దృఢత్వానికి, ఆరోగ్యానికి ఉత్తమమని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మానకొండూర్ మండలంలోని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు చేశారు. ప్రధానోపాధ్యాయులు యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన యోగా శిబిరంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. యోగా వ్యాయామమే కాకుండా జీవన విధానం అని, ఒత్తిడి లేని ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు అభ్యసించారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని వక్తలు పిలుపునిచ్చారు.

## అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 137-A సమక్షంలో ఉచిత థైరాయిడ్ స్క్రీనింగ్ క్యాంపులు




**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫాదర్స్ డే సందర్భంగా వాసుదేవ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 137–ఊ ఆధ్వర్యంలో ఉచిత థైరాయిడ్ స్క్రీనింగ్ క్యాంపులు విజయవంతంగా నిర్వహించారు. కరీంనగర్ వాసుదేవ హాస్పిటల్‌లో, ఇల్లంతకుంటలో కీర్తిశేషులు అల్లాడి ఆంజనేయ శర్మ జ్ఞాపకార్థం, రహీంఖాన్పేటలో అలయన్స్ క్లబ్ ఇన్‌స్టాలేషన్ సందర్భంగా ప్రత్యేకంగా పరీక్షలు చేపట్టారు. డాక్టర్ ఎలగందల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తామని, పాల్గొన్న వారికి మూడు నెలల పాటు ఉచిత వైద్య సంప్రదింపులు అందిస్తామని తెలిపారు. ఈ క్యాంపుల్లో వాసుదేవ హాస్పిటల్‌లో 50 మంది, ఇల్లంతకుంటలో 70 మంది, రహీంఖాన్పేటలో 35 మంది రక్త నమూనాలు ఇచ్చి థైరాయిడ్ పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది, అలయన్స్ క్లబ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు



**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా నగరంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి ఇచ్చిన స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని, ఆయన జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, అన్ని జిల్లాల్లో విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యకల తిరుపతి, బీసీ విభాగం అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, ఆదివాసి విభాగం అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, మహిళా నాయకురాలు జంగా అపర్ణ, సీనియర్ నాయకులు గాలిపెల్లి రత్నాకర్ చారి, యువజన నాయకులు నూతి సాయిచరణ్, పూసాల పవన్, సంతు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమృతాభిరామం,నా సాహిత్యాలాపనలో పుస్తకాల ఆవిష్కరణ




**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిలిం భవన్‌లో జరిగిన సభలో పెరుంబుదూరి మానస రచించిన అమృతాభిరామం నవల, దూడపాక శ్రీధర్ సంపాదకత్వంలో వెలువడిన నా సాహిత్యాలాపనలో కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు. భవానీ సాహిత్య వేదిక అధ్యక్షుడు వైరాగ్యం ప్రభాకర్ మాట్లాడుతూ అమృతాభిరామం అనుబంధాల, ప్రేమానురాగాల సమాహారం కాగా, నా సాహిత్యాలాపనలో సమాజానికి దిశానిర్దేశం చేసే సందేశాత్మక కవితలతో కూడిన సంకలనం అని అన్నారు. సభాధ్యక్షుడు దూడపాక శ్రీధర్ ఈ నవల పాఠకులను ఏకబిగిన చదివించే గుణం కలిగి ఉందని పేర్కొన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ కోఆర్డినేటర్ పెరుంబుదూరి శ్రీనాథ్, ఉదయ సాహితి తెలంగాణ ఉపాధ్యక్షుడు పెరుంబుదూరి లింబగిరి స్వామి నవలలోని బంధాలను, రచయిత్రి ప్రతిభను ప్రశంసించారు. రచయిత్రి మానస సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రామోజీ ఫిల్మ్ సిటీ డ్యాన్స్ మాస్టర్ నాగరాజు, తెలంగాణ ఉద్యమ కళాకారులు, ప్రజా గాయకులు, వివిధ ప్రాంతాల నుండి కవులు, కవయిత్రులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయ ప్రహరీ గోడకు బండి సంజయ్ ఆర్థిక సాయం



**హుస్నాబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామంలో ముదిరాజ్ సోదరుల ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న పెద్దమ్మతల్లి దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆర్థిక సాయం ప్రకటించారు. గ్రామ ముదిరాజ్ పెద్దలు ఆయనను కలసి ఆలయ ప్రాంగణంలో ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు సమకూర్చాలని విజ్ఞప్తి చేయగా, మూడు నెలల్లో అవసరమైన నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ సోదరులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## కట్టుదిట్టమైన భద్రతతో నీట్ రీ-ఎగ్జామ్

**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరంలోని 7 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 3,000 మంది విద్యార్థులు హాజరైన నీట్ రీ-ఎగ్జామ్‌ను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సీపీ గౌష్ ఆలం తెలిపారు కి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ అమలు చేసి, రెండు అంచెల్లో ఫ్రిస్కింగ్, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు, ఫిన్ జామర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలు కూడా పహారా



నిర్వహించాయి. పరీక్ష పూర్తయిన తర్వాత ప్రశ్నాపత్రాలను పోలీసు ఎస్కార్ట్‌తో సురక్షితంగా హైదరాబాద్‌కు తరలిస్తామని సీపీ వెల్లడించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని, నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.

## ఎన్‌టీఏ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎన్ఎస్‌యూఐ అవగాహన సదస్సు




**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నీట్ పరీక్షల నిర్వహణలో ఎన్‌టీఏ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్ర విద్యాలయ పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులను కలిసి పరీక్షల్లో చోటుచేసుకున్న లోపాలు, ప్రశ్నాపత్రాల లీకేజీ కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. భవిష్యత్తులో పరీక్షలను పారదర్శకంగా, అవకతవకలు లేకుండా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఎన్‌టీఏకు పంపించనున్న వినతిపత్రంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించగా పలువురు ముందుకు వచ్చి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్, చేతన్ రెడ్డి, సుఫియాన్, శివరామకృష్ణ, అరవింద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సామాజిక సద్భావన సమావేశం



**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్థానిక జయగార్డెన్‌లో సామాజిక సద్భావన సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో 17వ, 18వ డివిజన్ కార్పొరేటర్లు వేముల కవిత, చంద్రశేఖర్, వాసాల రమేష్ పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ వజ్రదేవి, నర్సయ్యతో పాటు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పెద్దలు, వివిధ గ్రామాల ప్రముఖులు హాజరై సామాజిక అంశాలపై చర్చించారు. సమాజంలో ఐక్యత, సద్భావనతో అభివృద్ధి సాధ్యమని వక్తలు పేర్కొన్నారు.

## ట్రాఫిక్ కానిస్టేబుల్ అప్రమత్తతతో పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థి



**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్‌లో నిర్వహించిన నీట్--2026 పరీక్షకు హాజరయ్యే విద్యార్థి ఆలస్యమవుతుండగా, ట్రాఫిక్ కానిస్టేబుల్ కుమార్ చొరవతో సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకున్నాడు.విద్యార్థి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకోవడానికి ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రిస్తూ, మార్గదర్శకత్వం అందించిన కానిస్టేబుల్ కుమార్ అప్రమత్తతతో పెను ఇబ్బంది తప్పింది. విద్యార్థి కుటుంబ సభ్యులు, సీపీ గౌష్ ఆలం ఆయన మానవతా దృక్పథాన్ని అభినందించారు. ప్రజలకు అవసరమైన సమయంలో సహాయం చేయడం పోలీసుల బాధ్యతలో భాగమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**-ర్యాకల్ దేవ్‌పల్లెలో మహిళలతో సర్పంచ్ రమాదేవి సంపత్**




**ఎలిగేడు, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ర్యాకల్ దేవ్‌పల్లె గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ మహిళలతో కలిసి యోగాసనాలు, వ్యాయామం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “యోగతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది. వ్యాయామం శారీరక ఉల్లాసం కలిగించడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా పెంచుతుంది. ప్రస్తుత కాలంలో మానసిక ఒత్తిళ్లను తగ్గించుకోవడానికి ప్రాణాయామం, ఆసనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి” అని తెలిపారు.మహిళలు ప్రతిరోజూ ప్రాణాయామం చేయడం ద్వారా ఒత్తిడి నివారించుకోవచ్చని సూచిస్తూ, “మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి, ఆరోగ్య పరిరక్షణలో కూడా తక్కువ కాకూడదు” అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడిగే శివకృష్ణ గౌడ్, అంగనవాడీ టీచర్ ఓదేశ్వరి, గ్రామ మహిళలు, ఫీల్డ్ అసిస్టెంట్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మేధావుల సదస్సుకు ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ 12 ఏళ్ల అవినీతిరహిత, సుస్థిర పాలనతో దేశ గతినే మార్చేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్స్‌లో జరిగిన మేధావుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మోదీ పాలనలో భారత్ ఆర్థిక ప్రగతిలో నాలుగో స్థానానికి చేరిందని, అగ్రరాజ్యాలే ఆయనకు రెడ్ కార్పెట్ పరిచి గౌరవిస్తున్నాయని పేర్కొన్నారు. సామాన్యుడి కోసం మౌలిక సదుపాయాల విప్లవం, పేదరిక నిర్మూలన, డిజిటల్ విప్లవం, జాతీయ భద్రత, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్, రైతు సంక్షేమం వంటి రంగాల్లో మోదీ ప్రభుత్వం చారిత్రక విజయాలు సాధించిందని వివరించారు.దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తెచ్చి, 81 కోట్ల మందికి ఉచిత ఆహార భద్రత, 11 కోట్ల గ్యాస్ కనెక్షన్లు, 15 కోట్ల ఇళ్లకు టాయిలెట్లు అందించారని తెలిపారు. జామ్ పద్ధతి ద్వారా 51 లక్షల కోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి అవినీతిని అరికట్టారని అన్నారు.రైతుల ఖాతాల్లో 5 లక్షల కోట్ల పీఎం-కిసాన్ నిధులు జమ చేశారని, ఎరువుల సబ్సిడీ కింద 12 లక్షల కోట్లు ఖర్చు చేశారని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం 13 లక్షల కోట్ల నిధులు ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ, ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు ఆకుల శైలజ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ టవర్ సమక్షంలో ఫాదర్స్ డే సంబరాలు




**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫాదర్స్ డే సందర్భంగా పట్టణ నిరాశ్రయుల కేంద్రంలో గోల్డెన్ టవర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.దాత లయన్ నూనె వీర భాస్కర్ నిరాశ్రయులకు 1500 రూపాయల విలువైన పండ్లు, 12 మందికి టవల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, గోల్డెన్ టవర్ అధ్యక్షుడు లయన్ రంగు రాజు, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ ముమ్మాడి శ్రీనివాస చారి, కోశాధికారి లయన్ మండలోజు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.నిరాశ్రయుల సేవలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఫాదర్స్ డే వేడుకలకు ప్రత్యేకతను చేకూర్చింది.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

**సిద్ధిపేట/కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో సిద్ధిపేట క్రికెట్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ హైమావతి నేతృత్వంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని యోగా శారీరక--మానసిక ఆరోగ్యానికి అవసరమని, చిన్నారులను సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచి యోగాభ్యాసం అలవాటు చేయాలని సూచించారు. కలెక్టర్ హైమావతి యోగా భారతీయ ఋషులు ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అని, ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. కరీంనగర్‌లో జరిగిన వేడుకల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొని యోగాసనాలు వేశారు. యోగా అనేది శరీరం, మనస్సు, ఆత్మలను ఏకం చేసే జీవన విధానం అని,




జీవనశైలి వ్యాధులకు మందుల కంటే ముందు యోగా సహజ పరిష్కారం అని పేర్కొన్నారు. యోగ చేస్తే రోగం దూరం అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో యోగా ప్రపంచవ్యాప్త ఉద్యమంగా మారిందని, 190కి పైగా దేశాల్లో కోట్లాది మంది యోగా చేస్తున్నారని బండి సంజయ్ గుర్తుచేశారు. ఒక భూమి -- ఒక ఆరోగ్యం కోసం యోగా అనుసంధానం భారతదేశానికి గర్వకారణమని అన్నారు.ఈ సందర్భంగా నీట్ రీ-ఎగ్జామ్ రాసిన విద్యార్థులకు ప్రత్యేకంగా ఆల్ ది బెస్ట్ తెలిపారు. పరీక్షలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.జిల్లా అధికారులు, విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు అభ్యసించారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఫాదర్స్ డే వేడుకలు




**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వరల్డ్ ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రధాన అతిథిగా పాల్గొన్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తండ్రి కుటుంబ పోషణలో, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు.వేడుకల్లో తల్లిదండ్రులు పిల్లలతో కలిసి నృత్యాలు చేసి అలరించారు. ఫైర్లెస్ కుకింగ్ కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ ప్రతిభను ప్రదర్శించగా, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం, పిత్రు దినోత్సవ వేడుకలు

**-మేరా యువ భారత్, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.**

**దేవరకొండ జూన్ 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం లో యోగ దినోత్సవం మరియు ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగ గురువులు ఓంకారం మరియు వెంకటేశ్వర్లు విద్యార్థులచే యోగాసనాలు వేయించి యోగా గురించి వివరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్ విటి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ మరియు అంతర్జాతీయ పిత్రు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. యోగ వల్ల శారీరిక దృఢత్వం మానసిక ప్రశాంతత మరియు ఏకాగ్రత పెరుగుతాయని ఒత్తిడిని తగ్గించి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుందని, అలాగే శరీర వశ్యతను మెరుగుపరిచి కండరాల నొప్పులను నివారించడంలో అద్భుతంగా పనిచేస్తుందని, గుండెపోటు రాకుండా ఉంటుందని, జ్ఞాపక శక్తి




పెరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఉదయాన్నే యోగా చేయాలని అన్నారు. అనంతరం అంతర్జాతీయ పిత్రు దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి పిత్రు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. తల్లి నవ మాసాలు మోసి జన్మనిస్తే తండ్రి బిడ్డలు ప్రయోజకులు అయ్యేంతవరకు వారి ఆలనా పాలన చూస్తారని,తల్లి ప్రేమ ఎంత గొప్పదో, తండ్రి పాత్ర కూడా పిల్లల జీవితంలో అంతే ముఖ్యమని, కుటుంబ భద్రతకు, పిల్లల భవిష్యత్తుకు ఒక తండ్రి పడే కష్టాన్ని గుర్తుచేసుకుంటూ వారిని సత్కరించుకోవడానికి ఈ దినోత్సవం ఒక ప్రత్యేకమైన అవకాశమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, తాళ్ల సురేష్, కరాట మాస్టర్ గోపి, పందిరి వెంకన్న, బత్తుల సురేష్ ,రాజేష్, మురళి, రాఘవేందర్, పందిరి జ్యోతి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పిఈటి రజిత, ట్రైబల్స్ స్కూల్ విద్యార్థులు పిడి మహేశ్వరి ,జ్ఞానేశ్వరి, క్రీడాకారులు కళాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్‌గా యాహియఖాన్



**కల్వకుర్తి, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్‌గా కల్వకుర్తి పట్టణానికి చెందిన యాహియఖాన్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా యాహియఖాన్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్ కలిసి రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణ, కూచుకుల్ల రాజేష్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు యాహియఖాన్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వహీద్, సోఫీ, మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయం - అపురూపం

**ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**



**ఆమనగల్లు,జూన్ 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆనందం, ఉద్వేగం, ఆప్యాయత పలకరింపులు, చిన్ననాటి జ్ఞాపకాలు, చిలిపి ముచ్చట్లు, సెల్ఫీలు -- ఇవన్నీ కలగలసి ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని అపూర్వంగా మార్చాయి. 1992--1993 విద్యాసంవత్సరంలో ఎస్ఎస్సీ పూర్తి చేసిన విద్యార్థులు దాదాపు 33 సంవత్సరాల తర్వాత ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్ విలేజ్ కాన్ఫరెన్స్ హాల్లో కలుసుకోవడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా వారు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆనాటి తరగతి గదులు, పాఠశాల ప్రాంగణం, చేసిన అల్లరి జ్ఞాపకాలను మళ్లీ గుర్తుచేసుకున్నారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకోవడం ఈ సమ్మేళనానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.

## యోగతో ఆరోగ్యం- ఆరోగ్యంతో ఆనందం


**-షాద్‌నగర్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**



**షాద్‌నగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని మల్లికార్జున కాలనీలో పతంజలి యోగా సెంటర్లో శనివారం ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పానుగంటి శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, "రోగాలు వచ్చిన తర్వాత యోగా చేయడం కంటే ఆరోగ్యంగా ఉన్నప్పటి నుంచే యోగా సాధన అలవాటు చేసుకోవడం మంచిది. ప్రతిరోజూ కనీసం అరగంట యోగా చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది" అని అన్నారు. అలాగే ఆయన "ఈర్ష్య, ద్వేషాలను విడిచిపెట్టి ప్రశాంతమైన జీవనం గడపాలి. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణంలోని యోగా గురువులను ఎమ్మెల్యే చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. యోగా సాధన ద్వారా అనేక రోగాల నుంచి ఉపశమనం పొందిన వారు తమ అనుభవాలను పంచుకుని యోగా విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, బీజేపీ నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, బండారు రమేష్, కౌన్సిలర్లు పెంటయ్య, కొప్పునూరు ప్రవీణ్, జమాల్పూర్ సంతోషి, చందూలాల్, యోగా గురువులు వరలక్ష్మి, లింగమయ్య, రామచంద్రయ్య, వెంకటయ్య, కుమారస్వామి, రామయ్య, గవ్వయ్య, రమేష్, విజయ్, యోగా సాధకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎలిగేడు జీపీ కార్యాలయంలో ఫాదర్స్ డే వేడుకలు

**సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**



ఫాదర్స్ డే సందర్భంగా పలువురుని సన్మానిస్తున్న ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్

**ఎలిగేడు, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల పెద్దలు నాన్న స్థానంలో ఉన్న పలువురిని సన్మానించి సత్కరించారు. పిల్లల భవిష్యత్తు కోసం తండ్రులు పడే కష్టాలు అపారమని గుర్తుచేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, యువకులు, కుల సంఘాల పెద్దలు పాల్గొని తండ్రుల త్యాగాన్ని స్మరించారు.

## అరుదైన ఖగోళ వింత....!

**ఉమ్మడి వరంగల్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సంవత్సరములోనే అత్యంత సుదీర్ఘమైన పగలు, తక్కువ సమయం ఉన్న రాత్రి ఏర్పడతాయని 'వేసవి ఆయ నంతం' అంటారని శాస్త్రవేత్తలు తెలిపారు. జూన్ 21 న ఉత్తరార్ధగోళంలో ఒక అరుదైన ఖగోళ వింత చోటు చేసుకుంటుందని, భూమి తన అక్షముపై 23.5 డిగ్రీల కోణంలో సూర్యుడు వైపు గరిష్టంగా వంగి ఉండడం జరుగుతుంది. జూన్ 22 నుంచి పగటి సమయం రోజు రోజుకూ తగ్గుతూ డిసెంబర్ 21న అత్యంత తక్కువ పగటి సమయంగా' శీతాకాల ఆయ నంతం' నమోదవుతుందని తెలిపారు.

# నాగర్‌కర్నూల్‌లో నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్

**-స్థల పరిశీలన చేసిన జిల్లా ఎస్పీ, కలెక్టర్**





**తెలకపల్లి, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్ నిర్మాణం కోసం స్థలాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ళూా, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "పెరుగుతున్న వాహనాల రద్దీ నియంత్రణ కోసం ఇటీవలే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశాం. రాష్ట్ర ప్రభుత్వం నాగర్‌కర్నూల్ జిల్లాకు రెండు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు కేటాయించింది. వాటిలో ఒకటి జిల్లా కేంద్రంలో, మరొకటి కల్వకుర్తి ప్రాంతంలో ఏర్పాటు చేయనుంది" అని తెలిపారు. అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నామని, త్వరలో ప్రభుత్వ సహకారంతో జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ రేవంత్ చంద్ర, అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, నాగర్‌కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి, ఎస్సై గోవర్ధన్, ఆర్ఎస్ఎస్ ప్రశాంత్, శివాజీ పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త జయశంకర్ వర్ధంతి



**వెల్దండ, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ స్వరాష్ట్ర భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించారు. రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలుస్తాయి. ఆయన సిద్ధాంతపరమైన మార్గదర్శకాలు తరతరాలుగా ప్రజల హృదయాల్లో నిలుస్తాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, ఆర్జీ ఎంపీటీసీ హనుమంతు నాయక్, మాజీ ఉపసర్పంచ్ నరసింహ, మాజీ ఎంపీటీసీ రాములు, లింగం, మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు లాలయ్య, రమేష్, గోపాల్, శ్రీను, ప్రవీణ్, యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**యాచారం, జూన్ 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని నక్కర్త మేడిపల్లి గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ అన్నారు. ఆదివారం మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన లిక్కి లక్ష్మమ్మ సీఎం రిలీఫ్ నుంచి మాజురైన చెక్కును వారి కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ మరియు ఉప సర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి తో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో వారికి చెక్కు అందజేశారు. ఈ సంద్భంగా సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ మాట్లాడుతూ ... పేదలకు కార్పొట్‌స్థాయిలో వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకం అమలు చేస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆలంపల్లి మహేష్, ఆడాల శ్రీకాంత్, అండేకార్ అనిల్, మక్కపల్లి మహేష్, బూరె సురేందర్, కలకొండ పద్మ, వంగూరి మనోహర, బూరె కళమ్మ మరియుబేత జంగయ్య,వంగూరు జంగయ్య, బూరె కుమార్ తదితరులు ఉన్నారు.

# యోగతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**-మిర్యాలగూడలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**





**మిర్యాలగూడ, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్లో ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఆరోగ్య భారతి మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్వయంగా యోగాసనాలు చేసి, పాల్గొన్న వారితో కలిసి యోగాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరం. ఇది కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆధ్యాత్మిక వికాసానికి కూడా దోహదపడుతుంది. ప్రస్తుత ఒత్తిడితో కూడిన జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగను దినచర్యలో భాగం చేసుకోవాలి. యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, యోగా సాధకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు పాల్గొని యోగాసనాలు చేశారు. ఆరోగ్య భారతి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల నాయకులు, యోగా శిక్షకులు కూడా హాజరయ్యారు.

# రెండు గ్రామాల్లో యోగా దినోత్సవం



యోగా కార్యక్రమంలో ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్



రాములపల్లె సర్పంచ్ సిద్ది తిరుపతి యాదవ్

**-ఎలిగేడు, రాములపల్లెల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమాలు**

**ఎలిగేడు, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలిగేడు మండలంలోని ఎలిగేడు, రాములపల్లి గ్రామాల్లో ఆదివారం యోగా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎలిగేడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కప్పల ప్రవీణ్, రాములపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సిద్ది తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, యువకులు, వార్డు సభ్యులు కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "యోగ చేయడం వలన మానసిక ఒత్తిడి తగ్గి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి" అని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత చురుకుగా పాల్గొని యోగాసనాలు చేశారు.

**అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాడిన ఫలితంగా**

# సిమెంట్ ఫ్యాక్టరీని స్థాపించుటను రద్దు చేశారు

**-సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ**



**రామన్నపేట జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అఖిలపక్ష ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల క్రితం కాలుష్యకారక సిమెంట్ ఫ్యాక్టరీ ని రద్దు చేయాలని అఖిలపక్ష ఆధ్వర్యంలో అన్ని పార్టీల వారు మహిళలు విద్యార్థులు ,యువకులు, అన్ని వర్గాల వారు కొట్లాడి ప్రజాభిప్రాయ సేకరణలో ముక్తకంఠంతో వ్యతిరేకించి అంబుజా గో బ్యాక్ అనే నినాదాన్ని గట్టిగా వినిపించి ఫ్యాక్టరీని రద్దు అయ్యే విధంగా చేశామని, దానికి నిన్న అధాని కంపెనీ వారు కలెక్టర్ ఆఫీసులో కలెక్టర్, సమక్షంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేశామని, దానికి బదులుగా డ్రైఫోర్ట్ లాజిస్టిక్ కంపెనీని నెలకొల్పి స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఈ ప్రాంత అభివృద్ధికి కూడా సహాయం చేస్తామని అదాని కంపెనీ ప్రతినిధులు అందరి సమక్షంలో మాటిచ్చారని అన్నారు, ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ మాట్లాడుతూ అంబుజా ఫ్యాక్టరీని నెల కొల్పకుండా పోరాడి విజయం సాధించినందుకు అఖిలపక్ష నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సబ్ జైలు దేవరకొండలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**దేవరకొండ, జూన్ 21:(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సబ్ జైలు దేవరకొండలో రాష్ట్ర జైళ్ల శాఖ అధికారుల ఆదేశాల మేరకు జైలు సూపరింటెండెంట్ హర్షవర్ధన్ అధ్యక్షతన యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువులు ఓంకార్ మరియు వెంకటేశ్వర్లు హాజరై ఖైదీలు, జైలు సిబ్బందికి యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

ఈ సందర్భంగా యోగా గురువుల ఆధ్వర్యంలో ఖైదీలు మరియు జైలు సిబ్బంది వివిధ రకాల యోగా ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన ప్రక్రియలను అభ్యసించారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఒత్తిడి నియంత్రణ సాధ్యమవుతుందని యోగా గురువులు



వివరించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. జైలు సూపరింటెండెంట్ హర్షవర్ధన్ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని, ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఖైదీలలో సానుకూల దృక్పథం, క్రమశిక్షణ, మానసిక స్థైర్యం పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది సైదులు, శ్రావణ్ కుమార్, జాకీర్, శ్రీనివాస్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, ఖైదీలు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు

**-జూన్ 23న విద్యా వ్యతిరేక విధానాలకు నిరసన**

**దేవరకొండ, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ, "ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్ర చేస్తూ, ప్రైవేట్--కార్పొరేట్ పాఠశాలల ఆర్థిక దోపిడీకి కొమ్ముకాస్తున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా జూన్ 23న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిస్తున్నాం" అని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన 27,000 పాఠశాలల్లో 23,000 పాఠశాలలను మూసివేసి, కొన్ని



మండలాల్లో ఒకే పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్--కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం 25% ఉచిత సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్, ఎంఈఓ, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అని సూచించారు. అలాగే ఎన్ఈపీ--2020 అమలు చేయాలని, ప్రైవేట్ స్కూల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న బుక్స్, యూనిఫాంల విక్రయాలను నిషేధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి గుండాల శివరామకృష్ణ, యలమల హేమసుందర్, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ బబ్లు, భూషరాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి మనదే బాధ్యత

**-ప్రభుత్వ పాఠశాలలో ప్రజాప్రతినిధుల పిల్లలు.**



**దేవరకొండ జూన్ 21.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా చందంపేట మండలం గాగిల్లాపూర్ గ్రామం లో మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎలిజాల శ్రీనయ్య బడిబాట కార్యక్రమం లో భాగంగా మన ఊరు మనబడి మనదే బాధ్యత అనే నినాదంతో ప్రతి ఇంటికి తిరిగి వివరించారు. గ్రామ సర్పంచ్ గుడ్డేటి నాగార్జున ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి పాఠశాలలో విద్యార్థులను చేర్పించేల కృషి చేశారు. ప్రజా ప్రతినిధులైన ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు వినోద్ చారి కడారి యాదమ్మ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ఎలిజాల శ్రీనయ్య మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారని మిగిలిన చిన్నారులను చేర్పించేలా ప్రోత్సహిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నందున పాఠశాలలో చేర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్,పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.


# అంగరంగ వైభవంగా వాసవి మాత ప్రథమ పుష్కర వార్షికోత్సవం



**మర్రిగూడ, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ గ్రామంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం 12వ ప్రథమ పుష్కర వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఎనిమిది మంది పూజారుల చేత వేదమంత్రాలతో సుప్రభాతం, గణపతి పూజ, కలశ స్థాపన నిర్వహించారు. సన్నాయి ధ్వనులతో కలశముల ఊరేగింపు, అమ్మవారి మూలవిరాట్లకు, రాజగోపురాలకు కలశ జలాభిషేకం, పంచామృతాలతో అభిషేకం చేశారు. ఉత్సవ విగ్రహాలకు అభిషేకం, అష్టోత్తర పూజ, కుంకుమార్చనలు, లలిత సహస్రనామ పారాయణం, నవగ్రహ హోమం, పూర్ణాహుతి ఘనంగా జరిగాయి. తరువాత శ్రీ నగరేశ్వర స్వామికి పంచామృతాభిషేకం చేసి, అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అర్థం దామోదర్ గుప్త మాట్లాడుతూ, "ఆలయ నిర్మాణం పూర్తయి 12 సంవత్సరాలు కావడంతో ప్రథమ పుష్కర వార్షికోత్సవ వేడుకలు నిర్వహించాం" అని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదం స్వీకరించి, అన్నప్రసాద వితరణలో పాల్గొని ఆశీస్సులు పొందారు.

# ఆత్మకూరు సబ్-డివిజన్‌లో కార్డన్ అండ్ సెర్చ్

**47 మద్యం బాటిల్లు స్వాధీనం - కేసులు నమోదు**



**నందికొట్కూరు, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ఆత్మకూరు సబ్-డివిజన్ పరిధిలో తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. మిడ్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బిరాపురం గ్రామం, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జద్దువారిపల్లి గ్రామంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో అక్రమ మద్యం కలిగి ఉన్న ఇద్దరిపై కేసులు నమోదు చేసి, 47 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు నేరచరిత్ర గలవారి ఇళ్లను, రౌడీషీటర్లను, అనుమానితులను సోదాలు చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో అవగాహన సమావేశాలు నిర్వహించి, మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. అధికారులు మాట్లాడుతూ, "డ్రగ్స్ సమాజానికి శాపం. వాటి వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, బెట్టింగ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. మహిళల రక్షణకు శక్తి యాప్ వినియోగించాలి. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను నివారించాలి. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి" అని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100/112కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. ఇలాంటి ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయి" అని అధికారులు హెచ్చరించారు.

# 25న బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**ఆమనగల్లు, జూన్ 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆదివాసీల హక్కులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆదివాసీ కాంగ్రెస్ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జూన్ 25 నుంచి నిర్వహించనున్న బస్సు యాత్ర పోస్టర్ ను ఆదివారం హైదరాబాద్ గాంధీ భవన్ వద్ద ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఎస్టీ రిజర్వేషన్ల అమలుకు 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా చేపడుతున్న ఈ యాత్ర ద్వారా ఆదివాసీల సమస్యలు, అభివృద్ధి అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు దారసింగ్, ఆదివాసీ వైస్ చైర్మన్ లింగం నాయక్, రాష్ట్ర కో ఆర్డినేటర్ కృష్ణ నాయక్, సుభాష్ నాయక్, మల్లిఖార్జున్, మోహన్, కృష్ణ, సేవలాల్ రాథోడ్, హరి నాయక్ తదితరులు ఉన్నారు.

# భారీగా నల్లబెల్లం పట్టివేత



**ఆమనగల్లు, జూన్ 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు కడ్తాల్ టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో నాటు సారాయి తయారీకి ఉపయోగించే 1,200 కిలోల నల్ల బెల్లం, 50 కిలోల పటిక (అలం)ను స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటకలోని బీదర్ నుంచి వివిధ గ్రామాలకు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ నేతృత్వంలో అధికారులు తనిఖీలు చేపట్టగా ౡ 05 ఖదీ 5600 నంబరు గల బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న సరుకు బయటపడింది. ఈ కేసులో మొత్తం నలుగురిపై కేసు నమోదు చేయగా, పిట్ల రాజును అరెస్ట్ చేశారు. మిగిలిన ముగ్గురు నిందితులు పరారీలో ఉండగా, వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని అధికారులు తెలిపారు. వాహనంతో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను కూడా సీజ్ చేశారు. ఎస్ఐ కృష్ణప్రసాద్‌తో పాటు ఎక్సైజ్ సిబ్బంది లింగయ్య, శివప్రసాద్, రాంరెడ్డి, శ్రీను, ఉపేందర్, అమాని, షాబాజ్ అహ్మద్ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.

# యోగా..నిత్య జీవితంలో భాగం కావాలి


**- మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్**





**ఆమనగల్లు, జూన్ 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నిత్య జీవితంలో యోగా భాగం కావాలని మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పట్టణ కేంద్రంలోని వివేక విద్యా భారతి పాఠశాలలో గవర్నమెంట్ హోమియో హాస్పిటల్ (ఆయుష్), ఎంఈఓ పాండు ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా డే వేడుకల్లో చైర్మెన్ పత్యనాయక్, కౌన్సిలర్ సభ్యులు పాపిశెట్టి రాము, ఎర్రవోలు మహేష్, అనూష శ్రీశైలం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ప్రాప్తిస్తుందని, యోగా శరీరానికి వ్యాయామం మాత్రమే కాదు, మనసును, ఆత్మను సమతుల్యం చేసి ఆరోగ్యకరమైన జీవన విధానం చేకూరుస్తుందన్నారు. ప్రతిరోజు కొంత సమయం యోగాకు కేటాయిస్తూ జీవన శైలిని మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోలీ శ్రీనివాసులు ప్రిన్సిపల్ మహమూద్, యోగ గురువులు ఉమాపతి గౌడ్, సురేష్, నాయకులు సురేష్ నాయక్, శ్రీశైలం, ప్రేమ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 18వ సారి పీఆర్ఓ గా పాష



**ఆమనగల్లు, జూన్ 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు 18వ సారి పీఆర్ఓ గా ఎంఏ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లయన్స్ క్లబ్ చేసే సేవా కార్యక్రమాలను విస్తృత పరిచినందుకు గాను ఆయనకు మరోసారి అవకాశం వరించింది.. అంతర్జాతీయ స్థాయిలో మల్టిపుల్ రీజియన్ స్థాయిలో అవార్డులు ఎన్నో దక్కించుకున్నారు. తనపై నమ్మకం ఉంచి 18వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు క్లబ్ మాజీ గవర్నర్ లు జి చెన్న కిషన్ రెడ్డి, జూలూరి రమేష్ బాబు, మల్టిపుల్ ఫాస్ట్ చైర్మన్ ఎస్ నరేందర్ రెడ్డి, రామ్ రెడ్డి లయన్ ఐ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి. దామోదర్ రెడ్డి, లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ వీరబొమ్మ బిక్షపతి, రీజియన్ చైర్మన్ సందడి జనార్దన్ రెడ్డి, జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య, క్లబ్ అధ్యక్షులను క్లబ్ సభ్యులకు పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జీవశైలి ఒత్తిడి దూరానికి యోగ

**-నందికొట్కూరులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**







**నందికొట్కూరు, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్లో మున్సిపల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గిత్త జయసూర్య స్వయంగా యోగాసనాలు చేశారు. ఆయన మాట్లాడుతూ, "సూర్యనమస్కారాలు శరీరాన్ని దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. యోగా అనేది కేవలం వ్యాయామం కాదు, జీవనశైలి. ఇది ఒత్తిడిని దూరం చేసి ఆనందాన్ని దగ్గర చేస్తుంది. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, "నందికొట్కూరు -- ఆరోగ్య భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి" అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీసు సిబ్బంది, ప్రైవేటు పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యోగ ఆరోగ్యానికి మేలు

**-నందికొట్కూరులో కోర్టు ఆవరణలో ఘనంగా యోగా దినోత్సవం**



**నందికొట్కూరు, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు కోర్టు ఆవరణలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఏ. శోభారాణి, జూనియర్ సివిల్ జడ్జి వి. దివ్య పాల్గొని యోగాసనాలు చేశారు. ప్రముఖ యోగా మాస్టర్ రాజు వివిధ ఆసనాలను చేయించి, వాటి ప్రయోజనాలను వివరించారు. అనంతరం జడ్జీలు మాట్లాడుతూ, "ప్రతిరోజూ యోగాసనాలు అలవాటు చేసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నడక, ఆటల ద్వారా కూడా ఆరోగ్యవంతమైన శక్తి, ఉత్తేజం పొందవచ్చు" అని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు రెహమాన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా - దైనందిక జీవితంలో భాగం కావాలి

**మహబూబాబాద్ సబ్‌జైల్లో ఘనంగా యోగా దినోత్సవం**



**మహబూబాబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ సబ్‌జైల్లో గత పక్షం రోజులుగా యోగా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జైలర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ, "యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప ఆరోగ్య వరం. యోగాభ్యాసం ద్వారా మానసిక ప్రశాంతత, శరీర దారుఢ్యం, రోగనిరోధక శక్తి పెరుగుతాయి. ఆరోగ్యకరమైన, పరిపూర్ణమైన జీవితం కోసం యోగా మన దైనందిక జీవితంలో భాగం కావాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యోగా గురువు ఉమ్మగాని అరుణ్ కుమార్కు జైలు శాఖ తరపున మెమెంటో, శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యుడు శంతన్ రామరాజు, జైలు సిబ్బంది, ఖైదీలు, అధికారులు పాల్గొన్నారు.

## అబ్లాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం



**పాపన్నపేట, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో గ్రామాల్లో నూతన శోభ సంతరించుకుందని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు. ఆదివారం అబ్లాపూర్ గ్రామంలోఎమ్మెల్యే అధికారులతో కలిసి నూతన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,శ్రీకాంత్ అప్ప,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**- టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**

**- మంత్రి సీతక్క, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయండి**



**ఆమనగల్లు, జూన్ 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా ముదిరాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్య నాయక్, స్థానిక సర్పంచ్ బిక్షపతి తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి, రైతుల సంక్షేమం, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. సోమవారం ఉదయం 8.30 గంటలకు కడ్తాల్ మండల కేంద్రంలో రూ.1 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన ఎంపీడీఓ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం తలకొండపల్లి మండలం గట్టుఇప్పల పల్లి గ్రామంలో యూనియన్ బ్యాంక్ నూతన శాఖను కూడా మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు కలిసి ప్రారంభించనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. సమావేశంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, టౌన్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోసు రవి, జహంగీర్ బాబా, రమేష్, తులసీ రామ్ నాయక్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- కలెక్టర్ పిలుపు**





**నంద్యాల, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియం ఆవరణలో ఆదివారం నిర్వహించిన యోగా కార్యక్రమం అనంతరం, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న లి"నశా ముక్త్ భారత్ అభియాన్"లిలో భాగంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి యువతకు పిలుపునిచ్చారు. ఆమె మాట్లాడుతూ, "యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకోవాలి. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి" అని అన్నారు. కలెక్టర్ ఈగల్ టీమ్ చేస్తున్న సేవలను అభినందిస్తూ, "సిగరెట్, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలతో పాటు మొబైల్ ఫోన్‌లకు అతిగా అలవాటు పడటం, సోషల్ మీడియా కంటెంట్‌ను అధికంగా వీక్షించడం కూడా వ్యసనాలుగా మారుతున్నాయి. ఇవి వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజానికి కూడా హానికరం" అని హెచ్చరించారు. మంచి స్నేహితులను ఎంచుకోవడం, సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవడం, విద్య, క్రీడలు, యోగా వంటి ఆరోగ్యకరమైన కార్యకలాపాల వైపు దృష్టి సారించడం ద్వారా యువత తమ లక్ష్యాలను చేరుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా యువతతో కలిసి మత్తు పదార్థాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడం సంతోషకరమని పేర్కొన్నారు. "దేశాభివృద్ధికి యువశక్తి కీలకం. మార్పు మన నుంచే ప్రారంభం కావాలి. అందరూ కలిసి ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా, భారతదేశాన్ని వ్యసనరహిత దేశంగా తీర్చిదిద్దుదాం" అని కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రామునాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనానికి యోగా తొలిమెట్టు

**-శ్రీశైలంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**







**శ్రీశైలం, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శ్రీశైలం దేవస్థానంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ముందుభాగంలోని గంగాధర మండపం వద్ద ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి, నంది మండపం వరకు విస్తృత ఏర్పాట్లతో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అర్చకులు, అధికారులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఒంగోలు చిన్నారులు శివస్తోత్ర నృత్యం ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ప్రముఖ యోగా శిక్షకుడు గంధవళ్ల బాలసుబ్రహ్మణ్యం యోగాసనాలు చేయిస్తూ, వాటి ప్రయోజనాలను ఆధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేసి వివరించారు. కార్యక్రమంలో త్రికోణాసనం, వజ్రాసనం, భుజంగాసనం, శలభాసనం వంటి ఆసనాలు చేయించి, తరువాత సూక్ష్మవ్యాయామం, ప్రాణాయామం (కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి), చివరగా ధ్యానం నిర్వహించారు. ప్రత్యేకంగా ఓంకార ఆకృతిలో యోగాసనాలు చేయడం విశేషం. దేవస్థానం ఆగమ పాఠశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓంకార రూపంలో యోగాసనాలు చేయడం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ, "యోగ సంప్రదాయం మన ఋషుల మహోన్నత బహుమతి. ఆలయాలలో యోగా చేస్తే రెట్టింపు శక్తి, ఉత్సాహం లభిస్తుంది" అన్నారు. కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ, "యోగ అనేది జీవన విధానం. ఒత్తిడి, శ్రమను సులభంగా నివారించగల మార్గం" అని పేర్కొన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు డా. చిట్టిబొట్ల భరద్వాజశర్మ, మేడా మురళీధర్, ప్రత్యేక ఆహ్వానితులు కారుపర్తి నాగమల్లేశ్వరరావు యోగా ప్రాముఖ్యతను వివరించారు. వ్యాఖ్యాతగా డా. దీవి హయగ్రీవాచార్యులు యోగా విశిష్టతను, ఆధ్యాత్మిక అనుభూతులను వివరించారు. కార్యక్రమం ముగింపులో యోగా గురువులకు, అధికారులకు శ్రీస్వామి అమ్మవారి శేషవస్త్రాలు, లడ్డు ప్రసాదాలు అందజేశారు.

# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలు

**- ప్రజల భద్రతకు పోలీసుల కృషి**

**-గార్ల, మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు**



**మహబూబాబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల భద్రత, సంక్షేమం, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలు నిర్వహించారు. గార్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్ధారం గ్రామంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 20 లీటర్ల గుడుంబా స్వాధీనం, సుమారు 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. అలాగే సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 60 వాహనాలను గుర్తించి చర్యలు చేపట్టారు. గ్రామస్తులకు సైబర్ నేరాల నివారణ, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తత, గంజాయి వల్ల కలిగే అనర్థాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండేపూడి గ్రామంలో సీఐ పవన్ ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో 12 కిలోల నకిలీ విత్తనాలు స్వాధీనం చేశారు. ఆరుగురిపై కేసులు నమోదు చేసి, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులకు నకిలీ విత్తనాల వల్ల కలిగే నష్టాలు, కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రైతులు కేవలం గుర్తింపు పొందిన డీలర్ల వద్ద నుంచే బిల్లుతో విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. పోలీసులు మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యం, రైతుల ప్రయోజనాలు, గ్రామాల భద్రతకు భంగం కలిగించే అక్రమ కార్యకలాపాలపై నిరంతరం చర్యలు కొనసాగిస్తాం. నకిలీ విత్తనాలు, గంజాయి, గుడుంబా లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి" అని విజ్ఞప్తి చేశారు.